بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ   نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ   وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 01.11.2019 (Telugu)**

## పోప్ సాధారణంగా శాంతి గురించి మాట్లాడుతారు, కానీ మీ ఖలీఫా శక్తివంతమైన దేశములనుద్దేశించి సంబోధించారు

## వాస్తవానికి వారు ఖిలాఫత్‌నకు గట్టి సహాయకులుగా యుండిరి

## గౌ॥ మౌలానా కె. మహ్మూద్ అహ్మద్ అహ్మదియ్యా జమాఅత్ ముబల్లిఘ్ కేరళ గారి సద్గుణముల ప్రస్తావన

*హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 01.11.2019 తేదీన - మస్జిద్ ముబారక్, ఇస్లామాబాద్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. గత కొద్ది రోజులు నేను యూరప్‌లోని పలు దేశాలలో పర్యటించాను. ఇందులో రెండు దేశములు హాలేండ్, ఫ్రాన్స్‌లో జల్సా సాలానా (వార్షిక సభలు) కూడ జరిగినవి. ఇదే విధంగా మస్జిదుల ప్రారంభోత్సవములు, ఇతర కార్యక్రమాలు కూడ ఇతర అతిథులతో నిర్వహించబడినవి. ఫ్రాన్స్‌లోని యునెస్కో భవనములో ఒక వేడుక జరిగినది. ఇందులో ఇస్లామీ బోధనలు వెలువడించు, విజ్ఞాన శాస్త్రము అభివృద్ధిలో ముస్లిముల పాత్రను ప్రస్తావించు అనుగ్రహము లభించినది. ఇంకా బర్లిన్‌లో ఒక కార్యక్రమము జరిగినది. ఇందులో రాజకీయ నాయకులు, విద్యావేత్తలకు ఇస్లామీ బోధనల గురించి తెలుపు అవకాశము లభించినది. వీటి వలన చాలా మంచి అనుకూల ప్రతిస్పందన వెలువడినది. తద్వారా ప్రతి చోట ఇస్లామీ బోధనలను అర్థము చేసుకొను సదవకాశము ఇతరులకు లభించినది. నేనిప్పుడు ఇతరుల అభిప్రాయములు కొన్ని తెలుపుతాను.

హాలేండ్‌లో జల్సా సందర్భమున డచ్ అతిథులతో ఒక కార్యక్రమములో మాట్లాడు అవకాశము లభించినది. 125 మంది డచ్ ముస్లిమేతరులు పాల్గొనిరి. రోటర్‌డమ్ నగరము నుండి వచ్చిన ఒక అతిథి హేమన్ మీటర్ గారిట్లనిరి. ఈ జల్సాలో ముస్లిములు సమావేశమగుచున్నారో ఏమౌతుందోనని నేను సభకు వచ్చేటప్పుడు చాలా భయానికి గురైతిని. ఇక్కడికి వచ్చిన తర్వాత ఇక్కడ శాంతి గురించి మాటలు జరుగుచున్న విషయమును చూచి ఆశ్చర్యము కలిగినది. పోప్ సాధారణంగా శాంతి గురించి మాట్లాడుతారు, కానీ మీ ఖలీఫా శక్తివంతమైన దేశములనుద్దేశించి సంబోధించారు.

మరో డచ్ భార్యాభర్తలు వచ్చియుండిరి. వారిట్లనిరి. సభ వాతావరణము చాలా విచిత్రముగా యుండెను. అందరు ఆనందంగా యుండిరి. ఒక స్వర్గసీమలా కనిపించుచుండెను. నా ఉపన్యాసము గురించి వారిట్లనిరి. దీని మంచి ప్రభావము మాపై పడినది. అనువాదకులు కూడ చాలా ప్రభావితం చేశారు. ప్రత్యక్షముగా మంచి అనువాదము జరుగుచుండెను. అనువాదకులపై కూడ బాధ్యత పడును. ఎందుకనగా వారెలా అనువాదము చేయుచున్నారో! కనుక ఎమ్.టి.ఏ.విభాగములో అనువాదము ఎలాగూ చేస్తున్నారు. వివిధ దేశములలో కూడ అక్కడ ఎప్పుడైనా సభలు, సమావేశములు జరిగినచో అనువాదములు మెరుగ్గా చేయవలెను.

మరొక అతిథి డేనీ హోర్కింగ్ గారిట్లనిరి. నాకిక్కడ చాలా మంచిగా అనిపిస్తున్నది. మీ ఖలీఫా గారు కూడ పరస్పరం శాంతి, సామరస్యము గురించి మాట్లాడుచున్నారు. మీ సంఘము అహ్మదీయులతో మాత్రమే కాక ఇతరులతో కూడ కులమతాలకతీతంగా వ్యవహరిస్తుంది. ప్రపంచములో ప్రబలిన అశాంతిని వారు ప్రస్తావించారు. శాంతి స్థాపన అవశ్యకతకు గట్టి నాంది పలికారు. మనమందరము కలిసి శాంతి స్థాపనకు కృషి చేయవలెను.

హాలేండ్‌లో అల్‌మీరా నగరములో మస్జిద్ ప్రారంభోత్సవములో అల్‌మీరా నగర చైర్మన్ 'బాలీ ఓవె తజల్' పాల్గొన్నారు. వారిట్లనిరి. మీ సంఘం సందేశము శాంతి సందేశము. శాంతి, మత స్వేచ్ఛ గురించి మీ ఖలీఫా గారు మంచి ఉపన్యాసము చేశారు. అల్‌మీరాలో ఇంతకు ముందు ప్రొటెస్‌టెంట్, కేథలికల్ మతస్థులు ఐక్యముగా వుండేవారు. ఇక ముందు అహ్మదీయులు కూడ మాతో ఐక్యముగా వుంటారని ఆశిస్తున్నాము.

మరో స్థానిక మహిళ ఏవోలిన్ గారిట్లనిరి. ప్రపంచమునకు ఇస్లాం ఈ చిత్రమును చూపకపోవడం విచారకరమైన విషయము. మీ సంఘం సభ్యులు చాలా శ్రమ జీవులు, అతిథిమర్యాదలు చేస్తారు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. అనంతరం ఫ్రాన్స్‌లో పర్యటించాను. అక్కడ వార్షిక సభ జరిగినది. అక్కడ కూడ అహ్మదియేతరులు, ముస్లిమేతరులతో సమావేశమైనది. ఇందులో సుమారు 75 మంది అతిథులు పాల్గొన్నారు. ఒక స్త్రీ అతిథురాలు ఇట్లనిరి. ఫ్రాన్స్‌లో జరిగిన వివిధ దాడులను ఖలీఫాగారు ఖండించి నప్పుడు ఈ దాడులకు ఇస్లాంకు ఎలాంటి సంబంధము లేదని వారు స్పష్టము చేశారు. ఇస్లాం స్వచ్ఛమైన బోధనను అహ్మదియ్యా జమాఅత్ ఇమాం బోధించిరి. ముస్లిములు సులభంగా పాశ్చాత్య దేశములలో ఇమిడి పోగలరని దీనితో తెలుస్తుంది. పాశ్చాత్య దేశములలో ఇస్లాంకు ఎలాంటి స్థానము లేదని, అక్కడ ముస్లిములు ఐక్యముగా వుండలేరని చెప్పేవారు పొరపాటు పడుతున్నారు. ఇటువంటి వారు నేటి ఉపన్యాసము వినవలిసి వుండెను.

మరాకిష్‌కు సంబంధించిన ఒక అతిథి సుఫ్యాన్‌గారు ఇట్లనిరి. మీరే నిజమైన ముస్లిములని నేటి ఉపన్యాసము వలన నాకు స్పష్టముగా తెలిసినది. మీరు ముస్లిములు కారని చెప్పేవారు పూర్తిగా తప్పిదానికి గురి అవుతున్నారు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. అక్టోబర్ 8వ తేదిన యునెస్కోలో ఒక సమావేశము ఉండెను. ఈ వేడుకలో 91 మంది అతిథులు పాల్గొన్నారు.

యునెస్కోలో మాలి అంబాసిడర్‌గా వున్న ఉమర్ ఖైదా గారు ఇట్లనిరి. అహ్మదియ్యా జమాఅత్ ఇమాం శాంతికి కృషి చేయుచున్నారు. వారి శాంతి సందేశము వలన వారికి నేను కృతజ్ఞతలు తెలుపుచున్నాను. ప్రపంచ న్యాయము, సామరస్యమును అహ్మదియ్యా జమాఅత్ ఇమాం ఏ విధంగా ప్రవేశ పెట్టినారో అది ప్రపంచానికి ఎంతో అవసరమైనది.

మాలీకి సంబంధించిన మరొకరు ఫ్రాన్స్‌లో వుంటున్న కేథలిక్ సభ్యుల అసోసియేషన్ అధ్యక్షులు యాలూ గారు కూడ ఈ కార్యక్రమములో పాల్గొన్నారు. వారిట్లనిరి. అహ్మదియ్యా జమాఅత్ ఇమామ్ ప్రవేశపెట్టుతున్న ఇస్లాం ప్రపంచములో ఏర్పడినచో ప్రపంచ సమస్యలన్ని సమసిపోవును.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. స్ట్రాస్ బర్గ్ ఫ్రాన్స్‌లో ఒక మస్‌జిద్ ప్రారంభించబడినది. అక్కడ జరిగిన వేడులో 191 మంది అతిథులు పాల్గొన్నారు. ఫ్రంచ్ పార్లమెంట్ సభ్యురాలు ఇట్లనిరి. ఖలీఫా గారు ప్రవేశపెట్టిన ఈ నిజమైన, స్వచ్ఛమైన ఇస్లాం గురించి తెలుసుకొను అవసరము ఫ్రంచ్ ప్రజలకు ఎంతైనా వున్నది.

మరో అతిథి ఇట్లనిరి. నా భావాలను వ్యక్తపరచలేని స్థితిలో నేనున్నాను. ఇస్లాం ఈ మహత్తర కోణము ఇంతకు ముందు నాకస్సలు తెలియదు. నేను నేడు విన్న దానిని ప్రశంసించక వుండలేను. ఇస్లాంలోని ఈ విభాగము శాంతిని ఆశించును. ఇది ఇస్లాం నిజమైన స్వరూపము. ఈ ఇస్లాంలో మానవతమున్నది, ప్రేమ, ఆప్యాయత వున్నది. మాకు చెప్పబడుతున్న ఇస్లాం నిజమైన ఇస్లాం కాక మరొకటని నాకిప్పుడు అర్థమైనది.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. అక్టోబర్ 14వ తేదీన జర్మనిలో మస్‌జిద్ వీజ్‌బాదన్ ప్రారంభించబడినది. ఈ వేడుకలో పాల్గొన్న అతిథుల సంఖ్య 370 వరకుండెను. ఒక కేథోలిక్ చర్చి బోధకుడు ఇట్లనిరి. మీరు చేసిన ఉపన్యాసములో అన్ని విషయములు తెలుపబడినవి. నేను వీటితో పూర్తిగా ఏకీభవిస్తున్నాను. ప్రపంచ నాయకులందరు శాంతి అంశమున ప్రసంగించినచో ఎంతో బాగుండును.

వీజ్‌బాదన్ పార్లమెంట్‌లో ఇంటిగ్రేషన్ కొరకు పని చేస్తున్న మరో మహిళ వూని గారిట్లనిరి. ఈ ప్రసంగము చాలా ప్రోత్సాహకరంగా వుండెను. నా కొరకు అతి ముఖ్యమైన, నేనెన్నడు మరచిపోలేని విషయమేమనగా అహ్మదీయులందరు తమ పరిసరాల కొరకు ఉపయోగకారులగా మారవలెను. ఇస్లాంలోని వర్గములన్నియు మీ వలె విశాల భావాలు కలిగినవారిగా మారినచో మనము పరస్పరం కలిసి మెలిసి నివసించుట ఎంతో సులభమగును. హుజూరె అన్వర్ ఇట్లనిరి. నేనిచట ఒక విషయము స్పష్టము చేయదలచితిని. అదేమనగా మనము కలిసి మెలిసి వుంటాము. కాని కొన్ని సార్లు కొందరు ముదాహనత్‌తో (మనసులో కాక బాహ్యముగా అంగీకరించు)వ్యవహరిస్తారు. కావున మీరు తమ బోధనకు లోబడి మాట్లాడండి. ప్రవర్తనల పరిధులు దాటకుండా సామరస్యముగా మన బోధన చెప్పవచ్చును. కావున భయపడవలసిన అవసరం లేదు. ఇంటిగ్రేషన్ అనగా గొప్ప ప్రవర్తనలు చూపిస్తు ఇస్లాం

బోధనను స్పష్టపరచుట.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. అనంతరం ఫిల్డాలో మస్జిద్ బైతుల్ హమీద్ ప్రారంభోత్సవ వేడుక జరిగెను. ఇందులో 330 అతిథులు పాల్గొన్నారు.

ఒక అతిథి హారల్ గారిట్లనిరి. మాకు ఇంతకు ముందు చూపబడిన ఇస్లాం చిత్రము సరిగ్గా లేకుండెను. కనుక నేటి ఈ వేడుక నా కొరకు ఒక అనుకూల, శాంతియుత సందేశము అందించినది.

ఒక స్థానిక ఉపాధ్యాయుడు హుజూరె అన్వర్ ప్రసంగము గురించి ఇట్లనిరి. దీనిని పాఠశాలలో విద్యార్థులకు వినిపించి దీని ద్వారా మీకు ఏమి అర్థమైనది ప్రశ్నించవలెను. ఈ అందమైన బోధన ఏ మతానికి చెందినది కావచ్చునని వారిని ప్రశ్నించవలెను.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. అనంతరం బర్లిన్‌లో ఇస్లాం మరియు యూరప్ అనే అంశమున ప్రసంగముండెను. పార్లమెంట్ సభ్యులైన అలెంగ్జాండర్ గారిట్లనిరి. ఈ అంశము ఆధునికమై, ఆధునిక అవసరాలకనుగుణంగా యున్నను ఖలీఫా గారు తమ అభిప్రాయమును ప్రాచీన ఇస్లాం బోధనలకు అనుగుణంగా ఆదిలోనే మతమును మానవ సానుభూతి, శాంతి, ఆశీస్సుల కొరకు స్థాపించబడెనని ఇస్లాం, ఖుర్ఆన్ నిరూపించెను.

ప్రొ॥ హేర్‌బట్ హేడే గారట్లనిరి. ఈ సంఘము విద్యా రంగములో విశిష్ట స్థానము పొంది ఇతర మత సంఘముల కంటే ఎంతో విభిన్నముగా కనిపిస్తున్నది.

మరో మహిళ స్వేన్ లీడన్ గారిట్లనిరి. అహ్మదియ్య జమాఅత్ ఇమామ్ భవిష్యత్తు తరాల బాధను గమనించి నేటి నాయకత్వాన్ని జాగ్రత్త పరిచిన విషయము నన్ను ఎంతో ప్రభావితం చేసెను.

ఒక అతిథురాలు ఇట్లనిరి. విద్య, శిక్షణ గురించి గల విషయము ఖలీఫాగారి ఉపన్యాసములో నాకు చాలా ముఖ్యమైనదిగా అనిపించినది. తమ పవిత్ర గ్రంథము తమకు బోధిస్తున్న బోధన తెలుసుకున్నప్పుడే మానవులు కష్టముల నుండి దూరముండగలరు. అహ్మదీ యువకులనుద్దేశించి హుజూర్ ఇట్లనిరి. ప్రత్యేకంగా పవిత్ర ఖుర్ఆన్ పఠించుట, అర్థము చేసుకొనుట నేడు అహ్మదీ నవయువకుల బాధ్యత. తద్వారా వీరు కూడ దాని గురించి గమనించుటకు, దాని వివేకమును అర్థము చేసుకొనుటకు, దాని బోధనను అనుసరించుటకు లేదా ఆ బోధనను విశ్వసించుటకు బాధ్యులగుదురు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. అనంతరం మస్జిద్ మహ్దీఆబాద్ ప్రారంభోత్సవము జరిగినది. ఈ వేడుకలో సుమారు 170 మంది అతిథులు పాల్గొనిరి. వైస్ మేయర్ అయిన ఒక అతిథురాలు ఇట్లనిరి. నేను తిరిగి పోయిన తర్వాత ఖలీఫా గారి విషయములను తప్పక వ్యాపింపజేయుదును. ఎవరైనా ఇస్లాంను విమర్శించినప్పుడు నేను ఖలీఫా గారి ప్రవచనములను ప్రస్తావిస్తు ఇస్లాం రక్షణకు ప్రయత్నింతును.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. నమాజుల తర్వాత నేనొక పరోక్ష అంత్యక్రియ ప్రార్థన కూడ చదివింతును. గౌ॥ మౌల్వీ మహ్‌మూద్ గారు ముబల్లిఘ్ సిల్సిల పాల్‌ఘాట్, కేరళ, ఇండియా 54 సం॥ల వయసులో అక్టోబర్ 15వ తేదీన మృతి చెందారు. .... వీరి కుటుంబములో అహ్మదియ్యత్ వీరి తండ్రి గౌ॥ మౌల్వీ కె. ముహమ్మద్ అల్వీ గారి ద్వారా వచ్చినది. వారు అహ్మదియేతరుల ప్రసిద్ధ విద్యావేత్త గా యుండిరి. అహ్మదియ్యత్‌ను స్వీకరించినందున వారు తీవ్ర వ్యతరేకతను ఎదుర్కొన్నారు. వారి ద్వారా కేరళ రాష్ట్రములో వందలాది మంది అహ్మదియ్యత్‌లో ప్రవేశించు అనుగ్రహము పొందిరి. కీ॥శే॥ మౌల్వీ కె.మహ్‌మూద్ అహ్మద్ గారు తమ తండ్రి ఉపదేశము వలన కళాశాల విద్యను మధ్యలోనే వదిలి జామిఅ అహ్మదియ్య (అహ్మదియ్య ధార్మిక విశ్వవిద్యాలయము)లో ప్రవేశము పొందిరి. 1988 సం॥లో పట్టా పొందిరి. కీ॥శే॥ చాలా గొప్ప విద్యావేత్త. నిష్ఠాపరులు, నమాజ్, ఉపవాసమునకు కట్టుబడి వుండిరి. తహజ్జుద్ సలుపేవారు. పేదల పెన్నిధి, సహనశీలురు, కృతజ్ఞత భావము, వినమ్రత గల వ్యక్తి. పవిత్ర ఖుర్ఆన్, హదీస్, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలా, గౌ॥ ఖలీఫాల పుస్తకములను లోతుగా పఠించిరి. అరబ్బి, ఉర్దు, మలయాలమ్, తమిళ భాషలలో వారికి మంచి పట్టుండెను. కీ॥శే॥ వద్ద తమ స్వంత గ్రంథాలయముండెను. అందులో అనేక అరుదైన పుస్తకములుండెను. కేరళ, తమిళనాడు, లక్ష్యద్వీప్, విదేశమైన కువైత్‌లో సేవలందించు అనుగ్రహము వారికి లభించినది. ఒక మంచి ఉపన్యాసకులు, వాదకులుగా యుండిరి. హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్రాబె

ఆదేశము మేరకు 1994 సం॥లో గౌ॥ దోస్త్ ముహమ్మద్ షాహిద్, హాఫిజ్ ముజఫ్ఫర్ అహ్మద్ గారితో కలిసి ఒక బద్ధ వ్యతిరేకి అయిన మౌల్వీతో జరిగిన చర్చలో పాల్గొను అవకాశము వీరికి లభించినది. కీ॥ శే॥ వసియ్యత్ చేసి వుండిరి. ఇద్దరు భార్యలు, ముగ్గురు కుమార్తెలు వీరి వెనుక వున్నారు. అల్లాహ్ తఆలా కృపానుసారము ఇద్దరు అల్లుండ్లు జీవిత సమర్పితులుగా వున్నారు. వీరి ఒక అల్లుడు ఇట్లు వ్రాసిరి. వీరు జామిఅ చివరి సంవత్సరము సెలవులలో వీరి తండ్రి ఆదేశము మేరకు ఇంటికి వెళ్ళకుండా రెండు నెలలు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకములను పఠించుటకు మాత్రమే గడిపిరి. జామిఅ విద్యార్థులకు ఇందులో ఒక గొప్ప ఆదర్శమున్నది. 1998 సం॥లో, 2015 సం॥లో అన్జుమన్ ఇషాఅతె ఇస్లాంతో జమాఅత్ చరిత్రాత్మక చర్చలు జరిగినవి. వీటిలో వాదకులుగా పాల్గొను అవకాశము వీరికి లభించినది. ఇంతేగాక కేవలం అల్లాహ్ తఆలా అనుగ్రహముతో అహ్లె ఖుర్ఆన్, అహ్లె హదీస్ వారితో వీరు విజయవంతమైన చర్చలు జరిపే అనుగ్రహము పొందిరి. కీ॥ శే॥ నమాజ్, ఉపవాసములకు కట్టుబడి వుండేవారు. చిన్న వయసు నుండే తహజ్జుద్ చదివే అలవాటుండెను. వారి అల్లుడు ఇట్లు వ్రాసిరి. బాల్యములోని ఒక సంఘటన ఇట్లు చెప్తుంటారు. ఒకసారి కీ॥ శే॥ తహజ్జుద్ నమాజ్ చదవలేక పోయిరి. అప్పుడు వారి తండ్రి వారితో ఇట్లనిరి. నీకు మఖామె మహ్మూద్ (ప్రశంసించదగ్గ స్థాయి) లభించాలని నీకు ఇష్టము లేదా? అప్పటి నుండి వారి ఆదేశమును తు.చ పాటించిరి. జీవితాంతం దీనిని ఆచరించిరి. ఎంతగా అంటే అనారోగ్యము, బలహీనతలో కూడ దీనిని పాటించిరి. ఖిలాఫత్ పట్ల ఎనలేని ప్రేమ, అభిమానముండెను. వినమ్రపూర్వక సంబంధముండెను. విద్యా, శిక్షణ, ప్రచార సభలలో ఒక పెద్ద భాగము ఖిలాఫత్ కొరకు కేటాయించేవారు. ఈ అంశము గురించి మాట్లాడేటప్పుడు అధికంగా భావోద్వేగానికి లోనయ్యేవారు. 2015 సం॥లో ఒక మహిళ తమ పిల్లలతో కలిసి అహ్మదియ్యత్‌లో చేరిరి. వారి భర్త విదేశాలలో వుండిరి. వారు తిరిగి వచ్చిన తర్వాత వారికి కూడ సందేశమందించిరి. ఖిలాఫత్‌ను విశ్వసించుట అనివార్యమా అని అతడు ప్రశ్నించెను. బదులుగా కీ॥ శే॥ ఖిలాఫత్ స్థాయి, ఖిలాఫత్ ప్రాముఖ్యత, శుభములను ఎంతో భావోద్వేగముతో తెలిపిరనగా వారు కన్నీరు పెట్టుకొనిరి. దీని ప్రభావము ఆ అహ్మదియేతరుని ఎంత పడినదనగా అతడు వెంటనే బైఅత్ చేసెను.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. వాస్తవానికి వారు ఖిలాఫత్‌నకు గట్టి సహాయకులుగా వుండిరి. అల్లాహ్ తఆలా వారిని క్షమించి, కరుణించును గాక! వారి స్థాయి అంతస్థులను పెంచు గాక! వారి సంతానము కూడ వారి పుణ్యములను కొనసాగించు అనుగ్రహము పొందుదురు గాక!

☆ ☆ ☆

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

| From, | To, |
|---|---|
| ................................................ | ................................................ |
| ................................................ | ................................................ |
| ................................................ | ................................................ |
| ................................................ | ................................................ |